# వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
సోమవారం 17 ఏప్రిల్ 2023


## వైభవంగా కాల గంగమ్మ వార్షికోత్సవ మహోత్సవం

### అమ్మవారి దర్శించుకున్న ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి



**ఒంటిమిట్ట ఏప్రిల్16 ప్రభాతవార్త:**

ఒంటిమిట్ట చెరువు కట్ట మీద వున్న కాల గంగమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవమహోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈనెల 15నుండి 16 వతేదీవరకు ఆమ్మవారి వార్షికోత్సవ వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఆదివారం ఆమ్మవారికి పెద్ద ఎత్తున బోనాలు సమర్పిం చారు. మండలంనుంచే కాక పలు ప్రాంతాలనుంచి ఆమ్మవారి భక్తులు విచ్చేసి ఆమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కు బడులు చెల్లించుకున్నరు.

**అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే**

కాల గంగమ్మ తల్లిని ఆదివారం రాజ ంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సిగే బాస్కర్ రెడ్డి, ఆలయ నిర్వాహకులు తదితరుల పాల్గొన్నారు.

## పేదల సంతోషమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

### – టిడిపి ఇన్‌ఛార్జ్ రమేష్‌కుమార్ రెడ్డి



**రామాపురం, ఏప్రిల్ 16ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని ప్రజలు సంతోషంగా ఉండడమే తెలుగు దేశం పార్టీ లక్ష్యమని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్ ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నీలకంఠరావుపేటలో రంజాన్ 250 కుటుం బాలకు రంజాన్ తోఫాను ఆయన పంపిణీ చేశారు. అనం తరం మాట్లాడుతూ రంజాన్ పండుగను ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలని తెలుగుదేశం పార్టీ ముఖ్య ఉద్ధేశ్యమన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి చంద్ర బాబునాయుడు ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. రౌడీరాజ్యాన్ని తరిమికొడ్దాం, మంచి పాలనను తీసుకు వస్తామన్నారు. రాష్టం బాగుపడాలన్న, యువతరకు ఉద్యోగాలు రావాలన్నా నిత్యవసర ధరలు తగ్గాలన్న తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుం దన్నా రు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రమేష్‌రెడ్డి, తెలుగుదేశంపార్టీ నాయకులు, నీల కంఠ రావుపేట ఉపసర్పంచ్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్. మహబూబ్ బాషా, మహేష్, రమేష్, షంషేర్ పాల్గొన్నారు.

# ఎంపీ అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డి అరెస్టు

### – 14రోజుల రిమాండ్ – చెంచల్‌గూడ జైలుకు తరలింపు

### – వివేకా హత్యకేసులో కొనసాగుతున్న అరెస్టుల పర్వం



వైఎస్ భాస్కర్‌రెడ్డిని వాహనంలో తరలిస్తున్న సీబీఐ అధికారులు



సీబీఐ అధికారులు ఇచ్చిన అరెస్టు మెమో

**పులివెందుల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :**

కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తండ్రి, పులివెందుల నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ ఇన్‌ఛార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డిని మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ఆదివారం ఉదయం సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. సుప్రీంకోర్టు ఇటీవల ఏప్రిల్‌చివరికి వివేకా హత్యకేసు దర్యాప్తు పూర్తి చేయాలని గడువు ఇచ్చిం ది. దీంతో సీబీఐ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మొన్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అనుచరుడు గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డిని అరెస్టు చేసిన రెండు రోజుల్లోనే మరోసారి వైఎస్ భాస్కర్‌రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్టు చేయడంతో జిల్లాలో సంచలనంగా మారింది. దీంతో వివేకా హత్యకేసులో అరెస్టుల పర్వం కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది. ఆదివారం తెల్లవారుజామున 3.30గంటలకు సీబీఐ అడిషనల్ ఎస్పీ ముఖేష్‌శర్మ ఆధ్వర్యంలో 10మంది అధికారులు వైఎస్ భాస్కర్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. వైఎస్ భాస్కర్‌రెడ్డి, వ్యక్తిగత కార్యదర్శుల చరవాణులను స్వాధీనం చేసుకుని 120బి నోటీసులు జారీ చేసి సుమారు గంటకు పైగా మాట్లాడారు. 120బి, రెడ్‌విత్ 301, 201సెక్షన్ల కింద అరెస్టు చేసినట్లు వైఎస్ భాస్కర్‌రెడ్డి భార్య వైఎస్ లక్ష్మికి మెమో అందించడంతో పాటు సమీప బంధువు అయిన జనార్ధన్‌రెడ్డికి అరెస్టు చేస్తున్నట్లు సమాచారం ఇచ్చారు. వైఎస్ భాస్కర్‌రెడ్డిని సీబీఐ అధికారులు భారీభద్రతతో రెండు ప్రత్యేక వాహనాలలో హైదరాబాదుకు తరలించారు. ఇదివరకే పలుమార్లు భాస్కర్‌రెడ్డికి సీబీఐ అధికారులు నోటీసులు జారీచేశారు. మార్చి 12న వైఎస్ భాస్కర్‌రెడ్డి కడప కేంద్ర కారాగారంలోని అతిథి గృహానికి వెళ్లారు. కానీ అక్కడ సీబీఐ అధికారులు లేకపోవ డంతో వెనక్కి వచ్చారు. ఇదివరకే వైఎస్ భాస్కర్‌రెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటి షన్ వేశారు. వైఎస్ వివేకా హత్యకేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఆయు ధా లు సరఫరా చేశారని, అటువంటి వ్యక్తికి సీబీఐ బెయిల్ ఎలా మంజూరు చేశారని పిటిషన్ వేయగా అది ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది. అప్రూవర్‌గా మారిన దస్తగిరి వైఎస్ భాస్కర్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డి ఏం జరిగినా చూసుకుంటారని ఎర్రగంగిరెడ్డి చెప్పాడని సీబీఐ అధికారులకు ఇచ్చిన వాంగ్మూలంలో వెల్లడించి నట్లు, హత్య జరిగిన సమయంలో వైఎస్ భాస్కర్‌రెడ్డిని గూగుల్ టేక్ అవుట్ ఆధా రంగా హత్యకు ప్రధాన సూత్రధారిగా సీబీఐ నిర్ధారించి అరెస్టు చేసినట్లు తెలు స్తోంది. వైఎస్ భాస్కర్‌రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్టు చేస్తున్నా రన్న విషయం తెలుసుకున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున వైఎస్ భాస్కర్ రెడ్డి ఇంటి వద్దకు చేరుకున్నారు. సీబీఐ అధికారులు వైఎస్ భాస్కర్‌రెడ్డిని కారులో ఎక్కించుకుని హైదరాబాదుకు తీసుకువెళ్లారు. అక్కడ ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వ హించి ఆదివారం కోర్టు సెలవు కావడంతో సీబీఐ కోర్టు న్యాయమూర్తి నివాసం చేరుకుని న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా 14రోజులు రిమాండ్ విధించారు. సీబీఐ అధికారులు కస్టడీకి కోరినట్లు తెలిసింది. అనంతరం చెంచల్‌గూడ జైలుకు భాస్కర్‌రెడ్డిని తరలించారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

### పొట్టకూటి కోసం వెళ్లి వస్తూ... కానరాని లోకాలకు...

- పాలెంపల్లె వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- చెన్నూరు బెస్త కాలనీకి చెందినవారుగా గుర్తింపు
- బోరున విలపించిన కుటుంబ సభ్యులు



**కడప క్రైం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**

పొట్టకూటి కోసం వెళ్లి తిరిగి ఇంటికి వస్తూ రోడ్డు ప్రమాదంలో నిండు ప్రాణా లు పోగొట్టుకొని కానరాని లోకాలకు వెళ్లి తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చిన హృదయవిదారక ఘటన ఆదివారం తెల్లవారుజామున 5.15 గంటల సమయం లో కడప నగర శివార్లలోని తిరుపతి-కర్నూలు జాతీయ రహదారి పాలెంపల్లె వద్ద చోటు చేసుకుంది. ఈ ఘోర రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలు.. చెన్నూరు మండలం బెస్తకాలనీకి చెందిన వెంకటేష్(19), దినేష్(26), వెంకట సురేష్(22)లతో పాటు మరికొంత మంది ఒంటిమిట్ట సమీపంలోని బ్యాక్‌వాటర్ వద్ద చేపలు కొనుగోలు చేసేందుకు శనివారం బయలుదేరారు. వెంకటేష్, దినేష్, వెంకట సురేష్‌లు ముగ్గురూ ద్విచక్ర వాహనంలో ఒంటిమిట్టకు వెళ్లారు. మిగతా వారు ఆటోలో వెళ్లారు. అయితే అక్కడ బ్యాక్ వాటర్ వద్ద చేపలు కొనుగోలు చేసి అదే గ్రామానికి చెందిన తోటి వారితో తమకు చెందిన చేపలను ఆటోలో ఉంచి వీరు ముగ్గురు చెన్నూరుకు వచ్చేందుకు ద్విచక్ర వాహనంలో బయలుదేరారు. అయితే కడప నగర శివార్లలోని పాలెంపల్లె సమీపంలోని వంతెన వద్ద రాజంపేట వైపు వెళ్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలు పూర్తిగా ఛిద్రమై రోడ్డుపై రక్తపారి వారి మృతదేహాలు చెల్లాచెదరయ్యాయి. సమాచారం తెలుసు కున్న చెన్నూరు ఎస్సై శ్రీనివాసులురెడ్డి తన సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సంఘటనపై ఆరా తీసి లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. సమాచారాన్ని కుటుంబ సభ్యులకు తెలిపి మృతదేహాలను శవ పరీక్ష నిమిత్తం రిమ్స్‌కు తరలిం చారు. దినేష్ తండ్రి రమణయ్య తమ బిడ్డలు పొట్టకూటి కోసం చేపలు కొనేం దుకు వెళ్లి తిరిగి వస్తూ కానరాని లోకాలకు వెళ్లారని రోధించారు. ఆదివారం రోజు చేపల వ్యాపారం చేసుకొని జీవనోపాధి కోసం కొంత డబ్బు సంపాదిస్తూ తమకు అండగా నిలుస్తూ చేతికొచ్చిన బిడ్డలు రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం పట్ల కన్నీరుమున్నీరుగా విలపించారు. మిగతా వారి తల్లిదండ్రులు ఘటనా స్థలిలో రోధించడం పలువురిని కంట తడి పెట్టించింది. తెల్లవారక ముందే తమ పిల్లల ప్రాణాలు తెల్లారిపోయాయని వారు రోధించడం పలువురిని బాధకు గురి చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో నాలుగుకు చేరిన మృతుల సంఖ్య

### – ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి



**రామాపురం, ఏప్రిల్ 16ప్రభాతవార్త:**

కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం పెట్రోల్ బంక్ సమీపంలో శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండుకార్లు ఢీకొని నలుగురు మృతి చందగా మరో నలుగురికి తీవ్ర గాయాలైనట్లు రామాపురం ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కడప జిల్లా బద్వేల్ పట్టణానికి చెందిన నరసయ్య, లక్ష్మమ్మ, చిన్నక్క, రాజారెడ్డి, హర్షవర్ధన్లు ఎపి 39 ఎఎ 9671 నెంబర్ గల కారులో బద్వేలు నుంచి రాయచోటికి వస్తుండగా మార్గమధ్యంలోనే రామాపురం మండలం పెట్రోల్ బంక్ సమీపంలోకి రాగానే రాయచోటి పట్టణం పోస్ట్ ఆఫీస్ బోస్‌నగర్ రాయచోటికి చెందిన గజ్జల వెంకటనాగేంద్ర, వరప్రసాద్ తన భార్య కూతురు ఎపి39 క్యూఈ 1844 నెంబర్ గల కారులో రాయచోటి నుంచి కడప వైపు వస్తుండగా రామాపురం పెట్రోల్ బంక్ సమీపానికి రాగానే ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ సంఘటనలో రాత్రి ముగ్గురు మృతి చెందగా తెల్లవారుజామున మరో వ్యక్తి మృతి చెందారు. మృతుల సంఖ్య నలుగురికి చేరింది. మృతి చెందిన వారిలో లక్ష్మమమ్మ (65), నరసయ్య (47), చిన్నక్క (60), రాజారెడ్డి (35) హర్షవర్ధన్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరంతా బద్వేలు సంబంధించిన వారు. అలాగే రాయచోటివైపు నుంచి కారులో వస్తున్న గజ్జల వెంకటనాగేంద్ర, వరప్రసాద్ తన భార్య కుమార్తెలకు తీవ్ర గాయాలయ్యాయి. రాయచోటివైపు నుంచి కారులో వస్తున్న గజ్జల వెంకటనాగేంద్ర వరప్రసాద్ తన భార్యకుమార్తెలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన నలుగురిని కడప రిమ్స్‌లో చికిత్స పొందు తునా న్రు. మృతులు రాయచోటిలో ఒకరు, లక్కిరెడ్డిపల్లిలో ఇద్దరు, కడప రిమ్స్ లో ఒకరు మృతి చెందారు. ఆదివారం మృతులను ఆయా ఆస్పత్రిలో శవపంచ నామా నిర్వహించి అనంతరం వారి బంధువులకు అప్పగించి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు**

కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం పెట్రోల్ బంక్ సమీపంలో శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కార్లు ఢీకొని నలుగురి మృతి చెందిన సంఘటనను ఆదివారం అన్నమయ్య జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు, అడిషనల్ ఎస్పీ రాజకమాల్, డిఎస్పీ శ్రీధర్‌లు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ప్రమాదాన్ని గురించి సిఐ వరప్రసాద్, ఎస్ఐ కొండారెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

### ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కలెక్టర్ గిరీష పిఎస్



**రాయచోటి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :**

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని, ఈ పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సూచిం చారు. ఆదివారం సాయంత్రం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి జూని యర్ కళాశాల ఆవరణంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు, ఆరాధన ప్రార్థనలు, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందిం చడమే రంజాన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. మైనార్టీ సోదరులు ఈ మాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున నేడు ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. అలాగే ముస్లిం సోదరులందరూ 30 రోజుల పాటు ఎంతో నిష్టగా ఉపవాసం ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ప్రతి ఒక్కరూ అల్లా మన్ననలు పొందాలన్నారు. రాబోయే రోజులలో హిందూ, ముస్లిం సోదరులు కలిసిమెలిసి జీవించి అన్నమయ్య జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ పవిత్ర రంజాన్ మాసంలో రంజాన్ పవిత్రతను గుర్తించి అల్లా అనుసరించిన మార్గంలో నడవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికి పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో 30రోజులుగా ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధ లతో ఉపవాసం ఉండి మూడు పూటలా నమాజ్ చేసుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని అల్లాను ప్రార్థిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా ఈ విందుకు హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు, ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అందరూ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈ ఇఫ్తార్ విందులో జిల్లా ఎస్పీ గంగాధర్ రావు, రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ ఓ సత్యనారాయణ, ఆర్డీఓ రంగస్వామి, జిల్లా అధికారులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జి. గణేష్‌కుమార్

**కడప, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :**

వైఎస్ఆర్ జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా జి.గణేష్ కుమార్ ఆదివారం అధికార భాద్యతలు చేపట్టారు. స్థానిక కలెక్టరేట్‌లోని జేసీ ఛాంబర్లో ముందుగా పురోహి తుల ఆశీర్వ చనాలు స్వీకరించిన అనంతరం ఉదయం 11 గంటల పైన జి.గణేష్ కుమార్ జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలను స్వీకరిం చారు. ఈ సందర్భం గా జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ వైఎస్ఆర్ జిల్లా జేసిగా బాధ్యతలు చేపట్టిన తను.. ఈ రోజు నుంచి ప్రభుత్వం తనకు అప్ప జెప్పిన విధులను, బాధ్యతలను పూర్తి చేసేలా పనిచేస్తూ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తా మన్నారు. సమస్యలు ఎదురైతే ప్రజాప్రతి నిధులు వెంటనే తమదృష్టికి తీసుకువస్తే.. జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లాలో ప్రాధాన్యమైన ప్రతి అవసరాన్ని తీర్చేందుకు తనవంతు విధిగా కృషి చేస్తా మన్నారు. రెవెన్యూ, రీ సర్వే పనులు, భూ సమస్యలు, పౌర సరఫరాలు, భూ సేకరణ మొదలైన ప్రధాన అంశాలతో పాటు.. అన్ని శాఖలను పటిష్టం చేస్తూ వాటి ఫలాలను లబ్దిదారులకు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఇందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ సహకారం అందించాలని ఆయన కోరా రు. తన మీద నమ్మకంతో ముఖ్యమంత్రి సొంత జిల్లాలో తనను జేసిగా నియమించిన ప్రభుత్వా నికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ జిల్లా అభి వృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అంతకు ముందు నూతన జాయింట్ కలెక్టర్‌కు ఆర్డీవో ధర్మ చంద్రా రెడ్డి, డిఆర్వో గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్, అన్ని సెక్షన్ల పర్యవేక్షకులు స్వాగతం పలికి ఛాంబర్‌కు తీసుకెళ్లారు. పౌర సరఫరాల డిఎం అర్జున రావ్, సిపివో వెంకట రావు, సమాచార శాఖ సహాయ సంచాల కులు వేణుగోపాల్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి పూలమొక్క అందించి తమ శుభాకాంక్షలను తెలిపారు.



# విచారణలో కీలక అంశాలను వదిలేసిన సీబీఐ

### మీడియా సమావేశంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



- వ్యక్తులే లక్ష్యంగా సాగుతున్న సీబీఐ విచారణ
- దిగజారుడుతనానికి పాల్పడుతున్న సీబీఐ
- ధైర్యం కోల్పోకుండా నిజాయితీ నిరూపించుకుంటాం
- మా అభ్యంతరాలను పట్టించుకోని అధికారులు

**పులివెందుల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :**

మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ అధికారులు కీలక అంశాలను పరిగణలోకి తీసుకోకుండా విస్మరిస్తున్నారని, మా అభ్యంతరాలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని, పాత చింతకాయ పచ్చడిలాగ గత అధికారి చేసిన విచారణ నుంచే కొనసాగిస్తున్నారని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. నిజాలు బయటకు వచ్చి న్యాయం గెలవాలని, సునీత, సీబీఐ ఒకటే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సీబీఐ వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని విచారణ చేస్తోందని, కార్యకర్తలు, అభిమానులు ఎవరూ ధైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని, ఎటువంటి తప్పు చేయలేదని, కట్టు కథలు నమ్మవద్దని, మన నిజాయితీని నిరూపించుకుంటామని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం తన తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలుసుకున్న వెంటనే పులివెందులకు చేరుకున్న ఆయన మధ్యాహ్నం 3.30గంటలకు స్థానిక సీఎం క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకా రాసిన లేఖను దాచిపెట్టమని వివేకా పీఏ క్రిష్ణారెడ్డికి అల్లుడు రాజశేఖర్‌రెడ్డి చెప్పాడని, నేను జమ్మలమడుగు ఎన్నికల ప్రచారం వెళ్తున్న సమయంలో వివేకా బావమరిది నర్రెడ్డి శివప్రకాష్‌రెడ్డి తనకు ఫోన్ చేసి వివేకా చనిపోయిన విషయం చెప్పాడని, నేనే పోలీసులకు వివేకా హత్యకు గురయ్యారని చెప్పానన్నారు. నాపైనే నిందలు మోపడం దారుణమన్నారు. తన తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డిని ఊహించని విధంగా అరెస్టు చేశారని, గాలిమాటలు, గాలికబుర్లు చెప్పడం లేదని, సాక్షులు చెప్పిన స్టేట్‌మెంట్ల ఆధారంగానే చెబుతున్నానన్నారు. దస్తగిరి స్టేట్‌మెంట్‌లో అనేక కీలక అంశాలు, అవాస్తవాలు అని వాటిపైన ఉన్న అభ్యంతరాలను పట్టించుకోకుండా సీబీఐ కీలక అంశాలను విస్మరించిందన్నారు. వాస్తవాల ఆధారంగా విచారణ చేయాలని, అప్రూవర్‌గా మారిన దస్తగిరి ముందస్తు బెయిల్‌కు సీబీఐ సహకరిం చిందని ఆరోపించారు. పాత అధికారులు చేసిన విచారణనే కొత్త అధికారులు చేస్తున్నారు. రెండో భార్యకు ఆస్తి రావాలని వివేకా అనుకున్నారు. 2010లో షేక్ మహమ్మద్ అక్బర్‌గా వివేకా పేరు మార్చుకున్నారని, దీనికి సంబంధించి స్టాంప్‌పేపర్ చోరీ జరిగిందని, దీనిపై సీబీఐ విచారణ ఎందుకు చేయలేదో చెప్పాలన్నారు. ఏప్రిల్ 3న మా అభ్యర్థనలను సీబీఐ దృష్టికి తీసుకువెళ్లామని, దానిపై విచారణ ఎందుకు చేయలేదో చెప్పాలన్నారు. హత్యలో పాల్గొన్న నలుగురి పేర్లను వాచ్‌మెన్ రంగన్న పోలీసులకు చెప్పారన్నారు.

# వైఎస్ భాస్కర్‌రెడ్డి అరెస్టు అక్రమం

### – అరెస్టుకు నిరసనగా పులివెందులలో భారీ ర్యాలీ

### – స్వచ్ఛందంగా దుకాణాల మూసివేత



**పులివెందుల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :**

మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్‌ఛార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పులివెందులలో నిరసనలు చేపట్టారు. ఎన్జీవో సర్కిల్‌కు వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకుని అక్కడి నుండి పూలంగళ్ల కూడలి వరకు సీబీఐకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. తమ నాయకుడిని అన్యాయంగా ఈ కేసులో ఇరికించి అరెస్టు చేశారని, వాస్తవాలను పక్కన పెట్టారని, తప్పు చేసిన దస్తగిరిని వదిలిపెట్టి, దస్తగిరి ఇచ్చిన తప్పుడు వాం గ్మూలం ప్రకారం సీబీఐ అధికారులు వ్యవహరించడం దారుణం అన్నారు. వైఎస్ ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జిలు ధరించి, నోటికి నల్ల బ్యాడ్జిలు కటు ్టకుని శాంతియుతంగా నిరసన తెలిపారు. పూలంగళ్ల కూడలిలో బైఠాయించి సీబీఐ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వారి నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ కమిటి ఛైర్మన్ గోటూరు చిన్నప్ప, వైస్‌ఛైర్మన్ సర్వోత్తమ్‌రెడ్డి, జడ్పీటీసీ వెంకట బయపురెడ్డి, బలరామిరెడ్డి, కడి యాల లక్ష్మినారాయణ, కౌన్సిలర్లు కొండలరావు, కోడిరమణ, కిషోర్, గంగల వీరాంజనేయులు, అంబకపల్లె నారాయణస్వామి, బ్యాటరీల ప్రసాద్, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వై.యస్. వివేకా హత్య కేసులో వై.యస్. అవినాష్‌రెడ్డికి సిబిఐ నోటీసులు

**పులివెందుల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :**

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు సంబంధించి మరో మారు కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డికి సిబిఐ నోటీసులు జారీ చేసింది. ఆదివారం రాత్రి 9 గంటలకు ఫోన్ ద్వారా వైయస్ అవినాష్‌కు విచారణకు హాజరుకావాలని సమాచారం అందించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాదులోని సిబిఐ కార్యాలయానికి హాజరుకావాలని నోటీసు లో కోరింది. మరో మారు అవినాష్ రెడ్డిని సిబిఐ విచారించనుంది.


వై.యస్. భాస్కర్‌రెడ్డి అరెస్టు అప్రజాస్వామికం: ఎమ్మెల్యే IIలో

బాలికల చదువు సమాజ పురోగతికి పునాది IIIలో

## ఆర్థిక నేరగాళ్ళను ప్రోత్సహిస్తున్న మోడీ ప్రభుత్వం

మదనపల్లె, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :




బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ, సిపిఎం నిర్వహిస్తున్న ప్రచారభేరీ మూడవరోజు జడ్పిహైస్కూల్‌లో నుండి ఆర్టీసి బస్టాండు మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కరపత్రాలు పంచుతూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ, సిపిఎం నాయకులు క్రిష్ణప్ప, శర్మ, సాంబశివలు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలను మతం పేరుతో మాయ చేస్తోందని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం సృష్టించిన సంపద, ప్రగతి బిజెపి ప్రభుత్వం దశాబ్దకాలంలో చిదిమేసిందన్నారు. మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తుందని, పార్లమెంటు సాక్షిగా రాష్ట్రానికి ఇచ్చిన హామీ ప్రత్యేకహోదా విభజన హామీలు, పారిశ్రామిక కారిడార్, గిరిజన యూనివర్శిటి, రైల్వే జోన్ వంటివి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేస్తోందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపకపోవడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి, సిపిఎం నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సూరి, తిరుమల, ఓబులేసు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి వందరోజుల పని కల్పిస్తాం

ఏపిఓ వెంకటేష్

కురబలకోట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :



కూలీల ప్రతి కుటుంబానికి ఉపాధిహామీ పథకం కింద వందరోజులు పని కల్పిస్తామని ఉపాధిహామీ ప్రోగ్రామ్ అధికారి వెంకటేష్ తెలిపారు. మండలంలో ఇప్పటి వరకు ఏప్రిల్ 1నుంచి 1725మందికి ఉపాధిహామీ పథకం కింద పని కల్పించినట్లు ఆయన తెలిపారు. కూలీలకు చెరువులు, కుంటలు, పూడికతీత పనులు చెరువులు ఆక్రమణలకు గురికాకుండా ట్రెంచింగ్ వంటి పనులు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. అమృత సరోవర్ కింద చెరువుకట్టల మరమ్మత్తు పనులు కూలీల చేత చేయిస్తామని తెలిపారు. అదే విధంగా ఒక్కొకూలీకి రోజుకు ఉదయం 6గంటల నుంచి 10గంటల వరకు పనిచేస్తే రోజు వేతనం రూ.272లు చెల్లిస్తామని తెలిపారు. కూలీలు ఉదయం పూట లేదా సాయంత్రం పూట పనులు చేసుకోవచ్చునని తెలిపారు. కూలీలు ఎక్కడికి వలస వెళ్ళకుండా ధరఖాస్తు చేసుకొన్న వారందరికి ఉపాధిహామీ పథకం కింద పనులు కల్పిస్తామన్నారు.

## మిట్స్ విద్యార్థి అంతర్జాతీయ ప్రతిభ

కురబలకోట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :



మిట్స్ కళాశాలకు చెందిన బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఏ.విశ్వనాథ్ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. బోపాల్‌లో జరిగిన ఇండియా ఇంటర్‌నేషనల్ సైన్స్ పెస్టివల్‌లో విశ్వనాథ్ ఆటోమెటీవ్ సెల్ఫ్ డ్రైవింగ్ కార్ ఆపరేటింగ్ సిస్టం అతిఫిషియల్ అనే శీర్షికను గైడ్ దుర్గాచరణ్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన విధానం అంతర్జాతీయ స్థాయిలో మూడవ బహుమతి లభించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. రూ.50వేలు నగదు బహుమతి ఆ విద్యార్థికి ప్రశంసాపత్రం అందచేసినట్లు ఆయన తెలిపారు. విశ్వనాథ్‌ను కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తీ నాదేళ్ళ, ప్రిన్సిపాల్. విభాగాదిపతులు అభినందించారు.

## జిల్లా సర్పంచ్‌ల సదస్సు విజయవంతం చేయాలి

రాష్ట్ర పంచాయితీ చాంబర్ ఉపాధ్యక్షులు సుబ్బరామయ్య

కలికిరి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :



చిత్తూరులో ఈనెల 18న జరగనున్న ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని సర్పంచ్‌ల సదస్సును విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయితీ చాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం జాయింట్ సెక్రటరి ఏ.రెడ్డిరామ్‌లు పిలుపునిచ్చారు. ఈనెల 18న చిత్తూరు ఆర్టీసి బస్టాండు హోటల్ భాస్కర్ భవనంలో సదస్సు జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు పంచాయితీ చాంబర్ అధ్యక్షులు వై.రాజేంద్రప్రసాద్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీముత్యాలరావు హాజరవుతారన్నారు. సదస్సులో సర్పంచ్‌లు పడుతున్న ఇబ్బందులపై చర్చించి భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు.కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా సర్పంచ్‌లు అందరూ హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## నేడు ముస్లిం సోదరులకు కిషోర్‌కుమార్‌రెడ్డిచే ఇఫ్తార్ విందు

కలికిరి. ఏప్రిల్ 16 ప్రభాతవార్త:

కలికిరి-కలకడ రోడ్డు మార్గంలో ఉన్న హేమాంచారి కళ్యాణమండపంలో సోమవారం సాయంత్రం 5గంటలక రంజాన్ మాసం సందర్భంగా మండలంలోని ముస్లిం సోదరులకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ఇఫ్తార్ విందు ఇస్తున్నట్లు రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎంఐ.హనీఫ్ టిడిపి మైనార్టీ సీనియర్ నాయకులు ముస్తఫా హజరత్‌లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## నేడు కలికిరిలో టిడిపి మండల సర్వసభ్య సమావేశం

కలికిరి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని హేమాంబరీచారి కళ్యాణ మండపంలో సోమవారం సాయంత్రం 4గంటలకు పీలేరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ నల్లారికిషోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందని మండల టిడిపి అధ్యక్షులు నిజాముద్దీన్ తెలిపారు. ఈ సమావేశానికి బూత్‌కమిటీ కన్వీనర్లు, నల్లారి అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని వారు పేర్కొన్నారు.

## విడాకులు పొంది పర్నిచర్ కోసం వెలితే దాడి

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :




అదనపు కట్నం కోసం వేధించే భర్త వద్దనుకొని కోర్టుకెళ్ళి విడాకుల మంజూరయ్యాయి. పర్నిచర్ కోసం అల్లుడు ఇంటికి వెళితే తన బిడ్డతో సహా తనపై దాడి చేశారని పుంగనూరు మండలం చంద్రమాకులపల్లె చెందిన సూర్యనారాయణరెడ్డి ఆవేదన చెందారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సూర్యనారాయణరెడ్డి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. పుంగనూరు మండలం చంద్రమాకులపల్లెకు చెందిన సూర్యనారాయణరెడ్డి కుమార్తె హేమశ్రీ నిమ్మనపల్లె మండలం చింతపర్తివారిపల్లెకు చెందిన భాస్కర్‌రెడ్డి ప్రేమించుకొని పెద్దల అనుమతితో వివాహం చేసుకొన్నారు. బెంగుళూరులో కాపురం చేస్తున్న సమయంలో ఇరువురు మధ్య మనస్పర్థలు రావడంతో కోర్టులో గతనెల 20న విడాకులు పొందారు. కలసి ఉన్నప్పుడు కొనుగోలు చేసిన ఆస్థుల విషయంలో భాగపరిష్కారం కాలేదన్నారు. ఐదురోజుల క్రితం భాస్కర్‌రెడ్డి, తండ్రి ఓబుల్‌రెడ్డి ఫోన్‌లో తమ కుమార్తెకు సంబంధించిన పర్నిచర్ తీసుకుపోవాలని పోన్ మేసేజ్ చేయడం జరిగిందని తెలిపారు. దీంతో తాము చింతపర్తివారిపల్లెకు వెళ్ళగా పథకం ప్రకారం దాడిచేశారని సూర్యనారాయణరెడ్డి ఆరోపించారు. ఈ దాడిలో తన కూతురు హేమశ్రీ తనకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. పోలీసులు విచారించి తమ బిడ్డకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## వలసపల్లె పంచాయితీ అభివృద్ధికి కృషి చేయాలి

ఎంపికి నాగరాజురెడ్డి వినతి

మదనపల్లె, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలం వలసపల్లె పంచాయితీ అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్ సరస్వతమ్మ కుమారుడు వైసిపి యువనాయకులు నాగరాజరెడ్డి ఎంపి మిథున్‌రెడ్డికి విన్నవించారు. ఆదివారం తిరుపతిలోని మంత్రి రామచంద్రారెడ్డి స్వగృహంలో ఎంపిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పంచాయితీలోని ప్రతి గ్రామం అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు. వలసపల్లె పంచాయితీ అభివృద్ధి కోసం తాను అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తానని ఎంపి మిథున్‌రెడ్డి నాగరాజరెడ్డికి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## 30న రామాలయంలో 108భక్తి గీతాలు

మదనపల్లె, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :



పట్టణంలోని సొసైటికాలనీలో వెలసియున్న శ్రీరామాలయంలో ఈనెల 30న 108 భక్తిగీతాల కార్యక్రమం మన సంస్కృతి కళా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆసంస్థ ప్రధాన కార్యదర్శి కలకట రెడ్డప్ప తెలిపారు. ఆదివారం ఉదయం రామాలయం సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్లె ప్రజలు శ్రమైకజీవన సౌందర్యాన్ని పొందుతూ పాడకున్న మన సంస్కృతి సాంప్రదాయాల, జానపద కళలు, భక్తి, భజన పాటలు రోజు రోజుకు కనుమరుగు అవుతున్న దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు, మండపం మేనేజర్లు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ వెంకటప్ప మృతి

రామసముద్రం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:



మండలంలోని ఆర్ నడింపల్లె పంచాయితీ జంగాలపల్లెకు చెందిన మాజీ సర్పంచ్ వెంకటప్ప ఆదివారం మృతి చెందారు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంతో భాదపడుతూ పలు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందారు. దీంతో ఆదివారం ఉదయం మృతి చెందారు. ఈయన మృతితో మండల నాయకులు, గ్రామస్థులు సంతాపం తెలిపారు.

## తప్పిన పెను ప్రమాదం

రామసముద్రం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :



మండలంలోని దినసరి సంతలో చెత్తడిబ్బల గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. మరమ్మత్తుల కోసం పక్కనే ఓ ప్రైవేటు బస్సును ఆపారు. ఆకతాయిలు పంటలు పెట్టడంతో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడడంతో బస్సు సమీపాన ఉండడంతో బస్సు అంటుకునే ప్రమాదం జరిగింది. దీనిని గమనించిన స్థానికులు బిందెలతో నీరు పోసి మంటలను ఆర్పివేశారు. దీంతో బస్సుకు మంటలు వ్యాపించకుండా అదుపుచేయడంతో ప్రమాదం తప్పిందని పలువురు చెబుతున్నారు.

## జాతీయ విద్యావిధానం 2020ని రద్దుచేయాలి

పీలేరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:



కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యావిధానం 2020ని రద్దుచేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్ డిమాండు చేశారు. ఉదయం యూటీఎఫ్ అన్నమయ్య జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశం పీలేరులోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలోని ప్రతి అంశం కేంద్రీకరణ, వ్యాపారీకరణ, మతతత్వకరణ, లక్ష్యంగానే ఉన్నాయి అన్నవిషయాల్లో కేంద్ర ప్రభుత్వ విపరీత జోక్యం వల్ల సమాఖ్య స్ఫూర్తి రాష్ట్రాల హక్కులు హరించబడతాయన్నారు. పాఠశాలల విలీనం పేరుతో పాఠశాల విద్యను విదేశీ విశ్వవిద్యాలయాల ప్రాంగణాల పేరుతో ఉన్నత విద్యను సెల్ఫ్ పెండింగ్ పేరుతో సాంకేతిక వత్తి విద్యలను ప్రభుత్వరంగంలో నిర్వీర్యం చేసి కార్పోరేట్లకు అధిక లాభాలు చేకూర్చే సాధనంగా ఎన్ఇపీ 2020 ఉంది, కావున దీనిని తక్షణమే రద్దుచేసి రాజ్యాంగ విలువలతో కూడిన నూతన జాతీయ విద్యావిధానాన్ని రూపొందించాలని వారు డిమాండు చేశారు. పాఠశాలల పర్యవేక్షణ ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేసేవిధంగా కా కుండా విద్యార్తులకు నాణ్యమైన విద్యాబోధన చేసేందుకు సహకరించేదిగా ఉండా లని ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల నుంచి మినహాయించాలని ప్రభు త్వ పాఠశాల వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. సీపీఎస్ రద్దుచేసి ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ పునరుద్దరించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కు, ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్ల సహాధ్యక్షులు శివారెడ్డి, కోశాధికా రి చంద్రశేఖర్, సుధాకర్‌నాయుడు, వెంకటరమణ, సీవీ రమణమూర్తి, భాస్క ర్‌రెడ్డి , సురేంద్రరెడ్డి అక్రంబాషా పాల్గొన్నారు.

## చిన్నారి మృతికి వ్యాక్సిన్ కారణం కాదు

కేవి.పల్లె, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:



మండలంలోని గర్ని మిట్ట పీహెచ్‌సీలో ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉషశ్రీ తనిఖీచేశారు. కేంద్రంలో వ్యాక్సిన్లు భద్రపరుస్తున్న విధానం, రిజిస్టర్లు పరిశీలించారు. వ్యాక్సిన్లు వేస్తున్న తీరుపై సిబ్బందిని విచారించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్ష్మీరెడ్డిగారిపల్లె గ్రామంలో శనివారం గ్రామ ఆరోగ్య కార్యకర్త రొటీన్ ఇమ్యునైజేషన్ సెషన్‌లో భాగంగా వ్యాక్సినేషన్ నిర్వహించినదని ఆసెషన్లో వ్యాక్సిన్ తీసుకున్న రెండు నెలల మగబిడ్డ వ్యాక్సిన్ కారణంగా మృతి చెందినట్లు తల్లిదండ్రులు భావించడంతో గ్రామంలో వదంతులు వ్యాపించినట్లు తెలియజేశారు. ఈసందర్భంగా ఆదివారం వైద్యాధికారి శ్యామల బందం గ్రామాన్ని సందర్శించి తల్లిదండ్రులను గ్రామస్తులను విచారించగా ఆదివారం వేకువజామున 4గంటల వరకు కూడా బిడ్డ బాగున్నట్లు తెలిసిందని ఆసమయంలో తల్లిపాలు త్రాగించి బిడ్డను పడుకోబెట్టి రంజాన్ మాసం కావడంతో ఇతర పనులు చేసుకుంటూ సుమారు ఆరు గంటల సమయంలో బిడ్డను గమనించగా అప్పటికే బిడ్డ కదలికలు లేకుండా ఉన్నట్లు గుర్తించి పీలేరు లో ఓఆసుపత్రికి తీసుకెళ్లగా వారు పరిశీలంచి బిడ్డ మతిచెందినట్లు తెలిపారు. వ్యాక్సిన్ వేసిన వెంటనే కానీ, ఆరోజు రాత్రికి కానీ బిడ్డకు ఎలాంటి సైడ్ఎఫెక్ట్స కలగలేదని, బిడ్డ మతికి మిల్క్ ఆస్పిరేషన్ కారణం కావచ్చని ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యాలయ సామాజిక ఎఆరోగ్య అధికారి నారాయణ, పీహెచ్‌సీ అధికారి భాగ్యలక్ష్మీ, రమాదేవి, కష్ణమ్మ, పురుషోత్తం, రమణి, రహీన బేగం, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## మానమ్మకం నువ్వే జగన్ మాభవిష్యత్తు నువ్వే కార్యక్రమం

ఎంపీపీ నూర్జహాన్

పీలేరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:



మానమ్మకం నువ్వే జగన్ మాభవిష్యత్తు నువ్వే కార్యక్రమం కలికిరి మండల పరిధి లో వేగవంతం చేస్తున్నామని కలికిరి ఎంపీపీ వేంపల్లె నూర్జ హాన్, వైసీపీ యువనాయ కులు బావాజీలు అన్నారు. ఆదివారం మండల పరిధిలో ని కలికిరి పట్టణం కొత్తపేట వీధిలో మానమ్మకం నువ్వే జగన్ మాభవిష్యత్తు నువ్వే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి జగనన్న స్టిక్కర్లు పంచిపెట్టడమే కాకుండా మండల పరిధిలో జరుగుతున్న అభివద్ది కార్యక్రమాలను దష్టిలో పెట్టుకుని జగనన్నకు తోడు అందించాలని వారు కోరారు. మళ్లీ మనందరం వైసీపీ అభివద్ది గుర్తించి మళ్లీ జగనన్ననే సీఎం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వేంపల్లె నూర్జహాన్, వైస్ సర్పంచి నూరున్నీసా, బావాజీ, ఫయాజ్, సయ్యద్ బాషా, షాహీర్, బావాజాన్, ఇనయతుల్లా వలంటీర్లు, గహసారధులు తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## తెదేపా మండల పార్టీ సమావేశాన్ని విజయవంతం చేయండి

మండల తెదేపా అధ్యక్షులు నిజాముద్దీన్

పీలేరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:



కలికిరి మండల పరిధిలోని తెదేపా నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని సోమవారం ఉదయం కలకడ రోడ్డులోని హేమాంబరాచారి కళ్యాణమండపంలో జరుగుతున్న సమావేశానికి తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి హాజరవుతారని ఈసమావేశంలో పార్టీ సంస్థాగత విషయాలను పార్టీలో ఉన్న నాయకులకు రాబోయే ఎన్నికలలో ఎలా నిర్వహించాలో అన్న విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన అన్నారు. పార్టీలో ఉన్న అన్ని అనుబంధ సంఘాల నాయకులతో పాటు మహిళా మండలి నాయకురాలు కూడా హాజరు కావాలని కోరారు. అనంతరం తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొంటారని అందరు ఆహ్వానితులేనని పవిత్రమాసం రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందుకు అందరుహాజరు కావాలని కోరారు.

## నేడే జగనన్న పట్టాలు పంపిణీ

పీలేరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:

పీలేరు గ్రామ పరిధిలో ఇప్పఇకే రెండు విడతలుగా జగనన్న పట్టాలు పంపిణీ చేశామని మరో విడత నేడు ఎంపీ మిథున్‌రెడ్డి, కలెక్టర్ గిరీషాపీఎస్ చేతులు మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని సర్పంచి హబీబ్‌బాషా తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలలో భాగంగా గూడులేని నిరుపేదలకు జగనన్న పథకంలో ఇప్పటికే వేల సంఖ్యలో పట్టాలు పంపిణీ కార్యక్రమం జరిగిందని , మరో విడత పంపిణీ చేసేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారని ఆయన అన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు మంచిపేరు తేవాలి

కలకడ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:




మండల పోలీసుస్టేషన్ ఆదివారం అన్నమయ్య జిల్లా ఎస్పీగంగాధర్ ఏఎస్పీ రాజ్‌కమల్ ఆకస్మిక తనికీ చేశారు. ఈసందర్భంగా అన్నమయ్య జిల్లా ఎస్పీ గంగాధర్ మాట్లాడుతూ స్టేషన్‌లో ఉన్న సిబ్బంది కష్టపడి తమ విధులను నిర్వహించి ప్రజల సమస్యలు వచ్చినప్పుడు చట్టపరమైన సమస్యలను చట్టపరమైన చట్టపరంగానే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజల్లో ఎలాంటి భావ వేదాలు లేకుండా ప్రజలతో మమేకమై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు మంచి పేరు తేవాలన్నారు. కలకడ మండల పోలీసు స్టేషన్ ఎస్ఐ తిప్పేస్వామి తమ సిబ్బ ంది ఎస్పీ గంగాధర్, రాజ్‌కమల్‌కు గౌరవ వందనాలను సమర్పించా రు. అనంతరం ఎస్పీ గంగాధర్, ఏఎస్పీలు స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. స్టేషన్ కేంద్రాలను కూడా పరిశీలించారు. అనంతరం కలకడ టౌన్ రోడ్డుపై కవాతు నిర్వహించారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి

జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

కేవి.పల్లె, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఆదివారం పార్టీ కార్యాలయంలో తెదేపా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ కాలంలో అసెంబ్లీ ఎన్నికలు రానున్నాయని అందరు సిద్దంగా ఉండాలని అన్నారు. రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదుకు ప్రతి ఒక్కరు నమోదు చేయించాలని ఓటర్ల నమోదు విషయంలో, మార్పులు చేర్పులు విషయంలో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షురాలు గీతాంజలి, తెదేపా నాయకులు సుధాకర్‌నాయుడు, వెంకటరమణ నాయుడు, శివారెడ్డి , ప్రసాద్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి , రాజశేఖర్, రెడ్డెప్పనాయుడు, ఎంజీవి రమణ, ద్వారక, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం

పీలేరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:

తిరుపతి నందు ఈనెల 17, 18వ తేదీలలో దక్షిణ మండల వ్యవసాయ పరిశోధన మరియు విస్తరణ సమావేశం జరుగును, ఈసమావేశంలో చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, నెల్లూరు, కడప జిల్లాల్లకు చెందిన శాస్త్రవేత్తలు అధికారులు పాల్గొంటారు. కావున రైతుసోదరులు ఈసమావేశంలో పాల్గొని వ్యవసాయంలో వారి వారి సమస్యలను సమావేశంలో తెలియపరచి శాస్త్రవేత్తలు అధికారులు తగు సలహాలు సూచనలు పొందగలరు.

## నేడు ఎంపీ, ఎమ్మెల్యే పర్యటన

పీలేరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:

పీలేరు పట్టణంలో సోమవారం రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఉదయం 7 గంటలకు షాదీమహల్ శంఖుస్థాపన, 7.30గంటలకు తిరుపతి మార్గంలోని ఆర్ఓ ప్లాంటు ప్రారంభం,9గంటలకు హౌసింగ్ లబ్దిదారుల లక్కీడిప్ పద్దతిలో ఇళ్ల పట్టాలు పంపిణీ, 11 గంటలకు ఒంటిల్లు ఆర్ఓ ప్లాంటు, 2 గంటలకు ముదుపుల వేముల ,2.30 గంటలకు మేళ్లచెరువు ఆర్ ఓ ప్లాంట్లు ప్రారంభిస్తారు, 4 గంటలకు గూడరేవుపల్లె ఆర్ఓ ప్లాంటు అనంతరం 4.45 గంటలకు సచివాలయం ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహిస్తారు, సాయంత్రం 6గంటలకు ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొంటారు. కావున అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, మండల ఇన్‌చార్జిలు, వార్డుమెంబర్లు, గహసారదులు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలన్నారు.

## ప్రతి ఒక్కరూ అగ్నిమాపక సేవలు వినియోగించుకోవాలి

ములకల చెరువు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ అగ్నిమాపక సేవలు వినియోగించుకోవాలని అగ్నిమాపక లీడింగ్ ఫైర్ మ్యాన్ కృష్ణయ్య అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక ఉమా శంకర్ కాలనీలో గ్యాస్ ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలనే విషయంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫైర్స్, గ్యాస్ ఫైర్స్ జరిగినప్పుడు వహించాల్సిన జాగ్రత్తలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం గ్యాస్ ప్రమాదాలపై డెమో చేసి చూపించారు. ఇళ్లలో ఎలక్ట్రికల్ ఫైర్స్ జరగకుండా ఐఎస్ఐ, ఎలక్ట్రికల్ వైరింగ్ పరికరాలను ఉపయోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో సిబ్బంది కృష్ణయ్య, గణేష్‌కుమార్, వీరభద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

– పరిశీలకులు గురువారెడ్డి

బి.కొత్తకోట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:



అవినీతిలో కూరుకుపోయిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని తంబళ్లపల్లె నియోజకవర్గ పరిశీలకులు గురువారెడ్డి హెచ్చరించారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు బి.కొత్తకోట మండలం గట్టు గ్రామంలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల సమస్యలు, ఇసుక అక్రమ రవాణా, విద్యుత్తు ఛార్జీల పెంపు, ఆర్టీసీ, గ్యాస్ సిలిండర్ పెంపుపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ అసమర్థ ప్రభుత్వం పనితీరుపై గడప గడపకు ప్రజలను అడిగి తెలుసుకొని వారి నుంచి పూర్తి వ్యతిరేకత రావడం విశేషం. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ కుడుం శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు నారాయణస్వామిరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటీవ్ మెంబర్ సుకుమార్, యూనిట్ అధ్యక్షుడు మోటుకు శివ, మైనార్టీ ప్రత్యేక సెల్ కార్యదర్శి మస్తాన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బద్దెలరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్డన్న, మహబూబ్‌బాషా, ఎస్.రెడ్డప్ప, జగదీష్, నాగరాజు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైఎస్ భాస్కర్‌రెడ్డి అరెస్ట్‌కు నిరసనగా వైకాపా ర్యాలీ

సిబిఐ దిష్టిబొమ్మ దగ్ధం

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో వైకాపా నేత వైఎస్ భాస్కర్‌రెడ్డి అరెస్ట్ అక్రమం అంటూ జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వైకాపా నేతలు నిరసన కార్యక్రమాలను చేపట్టారు. నల్లబ్యాడ్జిలతో స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహం నుంచి పాతబస్టాండు వరకు నిరసన, ర్యాలీ నిర్వహించారు. పాతబస్టాండులో సిబిఐ దిష్టిబొమ్మను వైకాపా శ్రేణులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని నైతికంగా దెబ్బతీసేందుకే వైఎస్ భాస్కర్‌రెడ్డిని సిబిఐ అరెస్ట్ చేసిందని విమర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రోద్బలంతోనే సిబిఐ కేసును తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. వివేకా హత్యకేసులో దోషులను తేల్చేందుకు వైకాపా వ్యతిరేకం కాదని, కాదంటే సిబిఐ ఏకపక్షంగా పక్షపాత దోరణితో విచారణ నిర్వహించడమే ఆక్షేపణీయం అన్నారు. సిబిఐకి వ్యతిరేకంగా వైకాపా నేతలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, భూమన శివశంకర్‌రెడ్డి, ఇరగంరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, గండికోట సుబ్బారెడ్డి, మాజీ డీసిఎంఎస్ ఛైర్మన్ దండు గోపి, పి.విశ్వనాథ్‌రెడ్డి, బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ నేత రమణయ్యకు జ్యోతిరావుపూలే అవార్డు

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎం.రమణయ్యకు జ్యోతిరావు పూలే ఎక్సెలెంట్ అవార్డును విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి బి.చంద్రకుమార్ అందజేశారు. తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి వి.శేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాజంపేట మండలం నారపురెడ్డిపల్లె ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎం.రమణయ్యకు ఈ పురస్కారం లభించింది. రమణయ్య పూలే పురస్కారం లభించడం పట్ల యుటిఎఫ్ రాజంపేట మండలశాఖ అభినందనలు తెలియజేసింది.

## బాలికల చదువు సమాజ పురోగతికి పునాది

– జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి

వేంపల్లె, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :

సమాజ పురోగతికి పునాది బాలికల చదువు అని జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం వేంపల్లెలోని ఏపీ రెసిడెన్షియల్ బాలికల ఉర్దూ పాఠశాలను జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి సందర్శించి అక్కడ ఉన్న విద్యార్థులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ పురోగతిలో బాలికల చదువు కీలకపాత్ర పోషిస్తుందన్నారు. సంస్కారం, జ్ఞానంతో లోకజ్ఞానం పొందాలని, అక్కడ ఉన్న విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్యంగా బాలికలు ఉన్నత లక్ష్యం, తపనతో ఉన్నత శిఖరాలు చేరాలంటే సున్నితమైన మనస్తత్వాన్ని విడనాడి సమాజంలో ఎదుర్కొనే పేదరికంను, అవమానాలను పాజిటివ్‌గా, ఛాలెంజ్‌గా తీసుకుని అనుకున్న లక్ష్యం కోసం లక్ష్యం నెరవేరే వరకు పోరాటం, ప్రయత్నం ఆపరాదని తెలిపారు. నిరంతర శ్రమ, సాధనను ప్రధాన ఆయుధాలుగా మార్చుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సీఆర్పీ ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

## భూ ఆక్రమణలను తొలగించిన రెవెన్యూ సిబ్బంది

సిద్దవటం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:



మండల పరిధిలోని శాఖరాజుపల్లి రెవెన్యూ విలేజ్ సర్వే నెంబర్ 422లో విస్తీర్ణం సుమారు 6 ఎకరాలు ఆక్రమణ చేసిన విషయం స్థానికులు మండల తహసీల్దార్ శంకర్‌రావుకు ఆదివారం ఫిర్యాదు చేయడంతో స్పందించిన తహసీల్దారు రెవెన్యూ సిబ్బందికి తెలిపి ఆక్రమణలు జరిగిన చోటికి పంపి తొలగించాల్సిందిగా కింది స్థాయి సిబ్బందికి ఆదేశించడంతో ఉప్పరపల్లె గ్రామ రెవెన్యూ సహాయకుడు వెంకట సుబ్బయ్య శాఖరాజుపల్లె గ్రామ రెవెన్యూ సహాయకుడు వెంకట సుబ్బయ్య ఇరువురు కలిసి ఓ ఆక్రమణలను తొలగించడం జరిగిందని తెలిపారు. మళ్లీ ఎవరైనా ఆక్రమణలు చేస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని తెలిపారు.

## అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

– అగ్నిమాపక అధికారి బసివిరెడ్డి

కడప క్రైం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:



అగ్నిమాపక కేంద్రం పరిధిలో కడప ఆర్టీసీ బస్టాండు ఎదురుగా గల సత్యసాయి అపార్ట్‌మెంట్స్‌లో ఆదివారం ఎల్‌పీజీ గ్యాస్ వలన కలిగే అగ్ని ప్రమాదాలను మరియు కరెంటు మూలంగా సంభవించే అగ్ని ప్రమాలను ఏ విధంగా అరికట్టాలో వారికి అగ్నిమాపక జిల్లా సహాయాధికారి పి.బసివిరెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.ఆర్.శ్రీధర్‌రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. ఎటువంటి అగ్ని ప్రమాదాలు సంబవించినా వెంటనే 101, 08562-242299, 9963737191 నంబర్లకు సమాచారం అందించాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప అగ్నిమాపక సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తథ్యం

– రాజశేఖర్‌రెడ్డి ఆశయాన్ని నెరవేరుద్దాం

వేంపల్లె, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :



ప్రస్తుత పరిణామాలు చూస్తోంటే అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తప్పక వస్తుందన్న ధీమా కలుగుతోందని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లెలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 52లోక్‌సభ స్థానాలు మాత్రమే వచ్చాయన్నారు. ఇండియాటుడే నిర్వహించిన సర్వేలో ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు వస్తే కాంగ్రెస్ పార్టీకి 191 సీట్లు వస్తాయని చెప్పారన్నారు. దీనిబట్టి దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ భారీగా పుంజుకున్నట్లు అర్థమవుతోందన్నారు. రాష్ట్రంలో వైకాపా పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతోందని తులసిరెడ్డి అన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆయన ఆహ్వానించారు. స్వర్గీయ కందుకూరి వీరేశలింగం పంతులు 176వ జయంతి వేడుకలను తులసిరెడ్డి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి తులసిరెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధ్రువకుమార్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నకేశవ, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, విశ్వనాథరెడ్డి, బద్రి, రాఘవయ్య, వెంకటేష్, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ భాస్కర్‌రెడ్డి అరెస్టు దుర్మార్గపు చర్య

వేంపల్లె, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :



మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో పులివెందుల నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ ఇన్‌ఛార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డిలు మండిపడ్డారు. ఆదివారం వైఎస్ భాస్కర్‌రెడ్డి అరెస్టుకు నిరసనగా వేంపల్లెలోని వైకాపా కార్యాలయం నుండి బస్టాండు వరకు వైకాపా నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని నల్లరిబ్బన్లతో శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ ఏకపక్షంగా విచారణ సాగిస్తోందన్నారు. కావాలనే ఎల్లోమీడియా బురదచల్లే ప్రయత్నం చేస్తోందన్నారు. వైఎస్ భాస్కర్‌రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేట జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాద్‌రెడ్డి, వేంపల్లె సర్పంచి ఆర్.శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, రాష్ట్ర హజ్‌హౌస్ కమిటి డైరెక్టరు మునీర్, సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్ వలి, ఏపీఎండీసీ డైరెక్టరు సల్మా, వేంపల్లె మండల యూత్ కన్వీనరు రవిశంకర్‌గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీ బలోపేతం కోసం కృషి చేయండి

– మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి

వేంపల్లె, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :



పులివెందుల నియోజకవర్గంలో టీడీపీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని, ఆ పార్టీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్‌రవి) అన్నారు. ఆదివారం వేంపల్లె మండలంలోని అలిరెడ్డిపల్లెలో వైకాపాకు చెందిన ఏమిరెడ్డి బాలక్రిష్ణారెడ్డి, అనుచరులు దాదాపు 100మంది తెదేపాలోకి చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ వారిని సాదరాభిమానంగా ఆహ్వానం పలుకుతూ, టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైకాపా నుండి టీడీపీలోకి వలసలు ప్రారంభమైనట్లు చెప్పారు. వైకాపా పార్టీలో కార్యకర్తలను పట్టించుకోకపోవడంతో టీడీపీకిలోకి వస్తున్నట్లు తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పులివెందులలో కూడా టీడీపీ జెండా ఎగుర వేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని, పార్టీలో సముచిత స్థానం కావాలంటే పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనరు రామముని రెడ్డి, అలిరెడ్డిపల్లె రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆర్.వి.రమేష్, పాపిరెడ్డి, దక్కా రమేష్, మహమ్మద్, తెలంగాణ వలి, జబీవుల్లా, గోగుల మల్లికార్జున, గోగుల మారుతి, చెంద్రాయుడు, వెంకటయ్య, రవికుమార్, శేషగిరితో పాటు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సీఐ ఇబ్రహీం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీనివాసనగర్‌లోని నూరాని మసీదులో ఆదివారం టుటౌన్ సీఐ ఇబ్రహీం 350 మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మసీదులోని మత పెద్దలు, సీఐ ఇబ్రహీంను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి, మీడియా మిత్రులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.

## నవరత్నాలుతో నయవంచన

గాలివీడు, ఏప్రిల్ 16ప్రభాతవార్త:



ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు పథకాలుతో వైకాపా ప్రభుత్వం ప్రజలకు నయవంచన చేసిందని మాజీ ఎమ్మెల్యే రాయచోటి టిడిపి ఇన్‌ఛార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వ చర్యలను దుయ్యబట్టారు. ఆదివారం గుండ్లచెరువు గ్రామం పసలవాండ్లపల్లెలో శ్రీదుర్గమ్మ జాతర సందర్భంగా టిడిపి నాయకులు ఇచ్చిన విందు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాల్లో అవినీతి అరాచకాలు ఎక్కువ అయ్యాయని వైకాపా ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. ప్రధానంగా సామాన్య ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువుల ధరలు అకాశాన్ని అంటాయని విద్యుత్, ఆర్టీసి వంటి ఛార్జీలు అమాంతం పెరగడంతో పేదప్రజల బ్రతుకులు భారమయ్యాయన్నారు. రానున్నది టిడిపి ప్రభుత్వమేనని బడుగు, బలహీన మైనార్టీ పేదల సంక్షేమానికి టిడిపి కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి వెంకట నారాయణరెడ్డి, సర్పంచ్ పార్థసారధిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య, మాజీ సర్పంచ్‌లు ఈశ్వరరెడ్డి, మహమ్మద్ రియాజ్, టిడిపి నాయకులు డాక్టర్ రామచంద్రారెడ్డి, వీరరాఘవులు, ప్రభాకర్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, నాగేశ్వర, గోవర్ధన్‌రెడ్డి, రామచంద్ర, బిసి నాయకులు వాసుదేవుడు పాల్గొన్నారు.

## వైభవంగా గంగ జాతర

దువ్వూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఏకోపల్లె గ్రామంలో ఆదివారం వైభవంగా గంగ జాతర నిర్వహించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీగంగమ్మ, శ్రీఅంకాళమ్మ, చౌడేశ్వరి అమ్మవార్ల ఆశీర్వాదంతో గ్రామోత్సవాన్ని పెద్దలు వివిధ పూజలు చేశారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు గ్రామ దేవతలకు పూజలు, షమీ వృక్ష యాగం, గంగ కాటమరాజు కథ నిర్వహించారు. అలాగే ఆదివారం గ్రామంలో మహిళలు బోనాలతో శ్రీగంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అలాగే గంగమ్మ జాతర ఉత్సవాల్లో మైదుకూరు టీడీపీ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## ఎంపీ నిధులతో ఈద్గా మైదానం పూర్తి

రూ.30లక్షలతో ఈద్గా మైదానంపనులు ముమ్మరం

రంజాన్‌కు పూర్తిచేస్తాం : కమిటీ నిర్వాహకులు వేంపల్లె బావాజీ

పీలేరు, ఏప్రిల్ 16ప్రభాతవార్తః



కలికిరి గ్రామ పరిధిలో గ్రామ శివారులోని ఈద్గా ఎకరా స్థలంలో నిర్మిస్తున్నామని దానికి కావలసిన నిధులు ఎంపీ నిధులతో కేటాయించడమే కాకుండా మండల నిధులు కూడా వెచ్చించి సుమారు రూ30లక్షల ఖర్చుతో త్వరితగతిన పూర్తిచేస్తున్నట్లు యువనాయకులు వేంపల్లె బావాజీ తెలిపారు. కలికిరి పట్టణంలో వేల సంఖ్యలో ముస్లీం మైనారిటీ నాయకులు ఉండటంతో వారు ఈద్గా మైదానంలో నమాజు చేసుకోవడానికి సౌకర్యంగా రూ.18లక్షలు ఎంపీ నిదులు మంజూరుచేశారని అదేవిధంగా ఎమ్మెల్యే ఆదేశాలతో, ఏపీ ఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి సహకారంతో రాబోయే రంజాన్ పర్వదినంకు ఈద్గా మైదానం పూర్తి చేసి అక్కడే నమాజుచేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. వేంపల్లె బావాజీతో పాటు ముస్లీం యువనాయకులు, వార్డుమెంబర్లు ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను పరామర్శించిన పుట్టా

దువ్వూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:



ఇటీవల అనారోగ్య కారణాలతో బాధపడుతున్న కార్యకర్తలను ఆదివారం మైదుకూరు టీడీపీ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పరామర్శించి బవారికి భరోసా కల్పించారు. మండలంలోని మీర్జగాన్‌పల్లెకు చెందిన వెంకటరమణ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద కోలుకుంటుండగా ఆయనను పుట్టా ఆరోగ్య యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అలాగే ఆరోగ్య ఖర్చుల నిమిత్తం కొద్ది మేర ఆర్థిక సాయం చేశారు. అలాగే చింతకుంటకు చెందిన ఇస్‌బాయ్ గారి దస్తగిరి ఇటీవల గుండె పోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల తెదేపా కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు హుసేన్ సాహెబ్, రైతుసంఘం అధ్యక్షులు సంజీవరెడ్డి, ఇజావుద్దీన్, లక్షుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## 18, 19వ తేదీన కొండమూల చౌడేశ్వరిదేవి జ్యోతి ఉత్సవాలు

చిన్నమండెం, ఏప్రిల్ 16ప్రభాతవార్త:



మండలంలోని దేవగుడిపల్లె గ్రామం కొండమాలలో వెలసి శ్రీ చౌడేశ్వరిదేవి జ్యోతి ఉత్సవాలు 18, 19వ తేదీల్లో మంగళ, బుధ వారాల్లో తొగటవీర క్షత్రియ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరగనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు ఉదయం నిర్వహిస్తారు. సాయంత్రం అమ్మవారిని పుష్పపల్లకిలో మేల్కోలుపు పద్యాలతో, మంగళ వాయిద్యాలు, బాణసంచాల మధ్య ఊరేగిస్తారు. తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం చేస్తారు. బుధవారం గ్రామంలో బంధుమిత్రులతో కలిసి విందుభోజనాలు జరుగుతాయి. సాయంత్రం జ్యోతి ప్రసాదం పంచిపెడతారు. ఈ ఉత్సవాలకు మండల వాసులే కాక మదనపల్లి, యల్లహంక, బెంగళూరు తదితర ప్రాంతాల నుండి అమ్మవారి భక్తులు భారీగా తరలివస్తారు.

## ఘనంగా గంగమ్మ తల్లి జాతర

సిద్దవటం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:



మండల పరిధిలోని భాకరాపేట ప్రధాన రహదారిలోని మూడు రోడ్ల కూడలిలో వెలసిన శ్రీశ్రీశ్రీ నడివీధి గంగమ్మ తల్లి జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. జాతర సందర్భంగా నిర్వాహకులు గంగమ్మ ఆలయాన్ని చూడ ముచ్చగటా అందంగా అలంకరించారు. గ్రామ ప్రజలు తెల్లవారుజామునుంచే గంగమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలను చేసి బోనాలను మొక్కుకున్న కానుకలను సమర్పించి కోర్కెలను తీర్చాలని సకాలంలో వర్షాలు కురిసి రైతు ఇంట సిరులు కురిపించాలని అమ్మవారిని వేడుకున్నారు.

## శ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపానికి స్థలం ఇప్పిస్తా

– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి, ఏప్రిల్ 16ప్రభాతవార్త:



రాయచోటి మున్సిపాలిటికే రామాపురంలో ఉండే శ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపానికి స్థలం కేటాయిస్తానని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, తొగట వీర క్షత్రియులకు హామీ ఇచ్చారు. ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రామాపురంలోని శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలోకి ప్రవేశించి దర్శనం చేసుకున్నారు. రాయచోటి జిల్లా కేంద్రం అయింది రాయచోటి చుట్టుపక్కల 13 మండలాలలో తొగట వీరక్షత్రియులు లక్షకు పైగా జనాభా కలిగి ఉన్నారు. వాళ్లందరికీ శ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపం లేదని రాయచోటి మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు విజయ భాస్కర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా అందుకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి స్పందించి తొగత వీర క్షత్రియులు పడుతున్న కష్టాలు చూసి కళ్యాణ మండపానికి స్థలం కోసం నేను కలెక్టర్‌తో మాట్లాడి స్థలం కేటాయించేలా చూస్తానని హామీ ఇచ్చారు. దీంతో తొగట వీర క్షత్రియులందరూ హర్షం వ్యక్తం చేశారు.

## రాజంపేటలో 3వ రోజు విస్తృతంగా అగ్నిమాపక వారోత్సవాలు

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



అగ్నిమాపక వారోత్సవాలను రాజంపేట పట్టణంలో ఆశాఖ అధికారి పి.శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం విస్తృతంగా నిర్వహించారు. గత 2 రోజులుగా వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై బహిరంగంగా ప్రదర్శన చేయడంతో పాటు ఆసుపత్రులు, ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాల్లో కరపత్రాలతో ముమ్మర ప్రచారం చేశారు. ఆదివారం అపార్టుమెంట్లలో ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా చర్యలు తీసుకోవాలో ప్రజలకు వివరించారు. ప్రధానంగా మహిళలు వంట చేసే సమయంలో గ్యాస్‌సిలిండర్లలో మంటలు వస్తే ఎలా ఆర్పాలో వారికి వివరించారు. ర్యాలీగా వెళ్లి వారోత్సవాల ఆవశ్యకతను ప్రజలకు కరపత్రాల ద్వారా అగ్నిమాపక సిబ్బంది పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.సత్యరాజు, బిసిఆర్ సుబ్రమణ్యం, పి.రవీంద్రబాబు, డి.శివయ్య, సి.నాగూర్ బాషా, ఎస్.రాజేష్, ఎ.శివశంకర్, సి.రవీంద్రబాబు, యు.రాజన్న పాల్గొన్నారు.

## వైబిఎన్ పల్లెలో అభయాంజనేయస్వామి వార్షికోత్సవ వేడుకలు

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



రాజంపేట పట్టణం వైబిఎన్ పల్లెలో అభయాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం 6వ వార్షికోత్సవ వేడుకలు ధర్మకర్త పోతుగుంట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏకాదశిని పురస్కరించుకొని గణపతిపూజ, నవగ్రహ పూజ, హోమం, అభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు ఉదయం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు అప్పలాచారి, అప్పజోడు విజయస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాత్రివేళల్లో అక్రమ మట్టి తరలింపు చేస్తే చర్యలు తప్పవు

ఓబులవారిపల్లె, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:

రాత్రివేళల్లో అక్రమ మట్టి తరలించే వారిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పీర్‌మున్నీ హెచ్చరించారు. రాత్రివేళల్లో కొంత మంది ఇటుకల బట్టీ వ్యాపారులు మట్టిని తరలించడం, ఎటువంటి అనుమతి లేకుండా ఇలాంటి ఘటనలకు పాల్పడడం ఎంత వరకు సమంజసమన్నారు. శనివారం రాత్రి జిల్లెల్ల మడకలో మట్టిని తరలిస్తుండగా పోలీసులకు పిర్యాదు చేసి మట్టి తరలిస్తున్న యంత్రాలను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించామన్నారు. వీటి పూర్తి వివరాలు తెలుసుకొని అనుమతులున్నాయా లేదా తదుపరి విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు.

## అంగరంగ వైభవంగా ఆంజనేయస్వామికి పూజలు

ఓబులవారిపల్లె, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లె ఆంజనేయస్వామి విగ్రహం వద్ద రాష్ట్ర వైసీపీ నాయకులు ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు వైసీపీ ప్రధాన యువజన కార్యదర్శి సాయివికాస్‌రెడ్డిలు ఘనంగా పూజలు నిర్వహించారు. అంతేకాకుండా చుట్టుపక్కల గ్రామాల భక్తులు పాల్గొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి కోలాటం, భజనలతో చూపరులను అలరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వేల మందికి భోజన వసతి కల్పించి ఎక్కడా భక్తులకు అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మండలంలోని గ్రామాల ప్రజలు పాల్గొని ఆంజనేయస్వామి పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వాసవీ అపార్ట్‌మెంట్‌లో అగ్ని ప్రమాదాలపై అవగాహన

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్ మోర్ సూపర్ మార్కెట్ వెనుక వాసవీ నగర్‌లో ఉండే శ్రీ వాసవీ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లో అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మూడవ రోజు ఆదివారం అగ్నిమాపక కేంద్రం ఇన్‌ఛార్జ్ అధికారి కె.వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణపై పలువురు అవగాహన కార్యక్రమాన్ని వారి సిబ్బంది ద్వారా పలు రకాల విద్యాసాలు ప్రదర్శించి అవగాహన కల్పించారు. అనంతరం అగ్నిమాపక కేంద్రం ఇన్‌ఛార్జ్ అధికారి కె.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ అపార్ట్‌మెంట్ వాసులు అగ్ని ప్రమాదాల పట్ల తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని, వంటింటిలోకి గాలి, వెళుతురు వచ్చేటట్లు చూసుకోవాలని, గ్యాస్ సిలిండర్లను మూయకుండా బయట ప్రాంతంలో ఉండేలా చూసుకోవాలన్నారు. అనుకోకుండా ప్రమాదవశాత్తు గ్యాస్ లీకేజీ అయినపుడు వెంటనే తడి బట్టను సిలిండర్‌పైన వేసి రెగ్యులేటర్ ఆఫ్ చేయడం వలన ప్రమాదాన్ని సులువురు అరికట్టవచ్చన్నారు. అనంతరం డెమో గ్యాస్ సిలిండర్ ద్వారా పలువురు మహిళలకు లీకేజీ అయినపుడు ఎలా ఆర్పివేయాలో అవగాహన కల్పించారు. అనంతరం వాసవీ అపార్ట్‌మెంట్ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్, సెక్రటరి తుమ్మలపెంట సురేష్ బాబు, ట్రెజరర్, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, కొప్పర్తి రాదయ్య, ముచ్చర్ల సుధాకర్ రావు, మురళీ మోహన్, రిటైర్ట్ ఆర్టీసి ఎంప్లాయ్ కృష్ణమూర్తి, వల్లంకొండు సత్యనారాయణ, చిన్ని శ్రీనివాసులు, మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, వనిత క్లబ్ మాజీ అధ్యక్షులు పత్తి హేమలత, పత్తి రమాదేవితో పాటు పలువురు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20వ తారీఖు వరకు అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని బద్వేలు పట్టణంలో అపార్ట్‌మెంట్లు, ఆర్టీసి బస్టాండ్, పెట్రోల్ బంకులతో పాటు పలు బహిరంగ ప్రదేశాలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వలన ఏదైనా అనుకోకుండా గ్యాస్ లీకేజీ అయి మంటలు వ్యాపించినపుడు ఆ మంటలను అదుపు చేసేందుకు ధైర్యంగా ముందు కొచ్చి ఎవరికి వారే అదుపు చేస్తున్నారన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగినపుడు అగ్నిమాపక సిబ్బంది తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి నివారించడంలో సిబ్బంది సేవలు సంతోషకరం అని పలువురు అగ్నిమాపక సిబ్బందిని శాలువాతో సత్కరించి వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపెంట జయప్రదాదేవి, ముచ్చర్ల సుజాత, చాటకొండు లక్ష్మీ, తుమ్మలపెంట లీలావతమ్మ, తులసి రాజన్న, వల్లంకొండు ప్రమీల, సముద్రాల పద్మావతి, కొప్పర్తి పరమేశ్వరితో పాటు కందుకూరు రమేష్, తుమ్మలపెంట సాయి శరణ్, రామకృష్ణ సృజన్ మరియు అగ్నిమాపక సిబ్బందితో పాటు పలువురు అపార్ట్‌మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్ రెడ్డి అరెస్ట్ అక్రమం

నాలుగు రోడ్ల కూడలిలో వైసీపీ నాయకుల నిరసన

బద్వేలు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :



కడప ఎంపీ అవినాష్ రెడ్డి తండ్రి వై.ఎస్.భాస్కర్ రెడ్డి అరెస్ట్ అక్రమం అని ఎమ్మెల్సీ డి.సి.గోవింద రెడ్డి అన్నారు. వై.ఎస్.భాస్కర్ రెడ్డి అరెస్ట్‌ను నిరసిస్తూ బద్వేలులో వైసీపీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి మాట్లాడుతూ వై.ఎస్.వివేకానంద రెడ్డి హత్య కేసులో సీబీఐ పూర్తిస్థాయిలో విచారణ చేయడం లేదని, కొన్ని అంశాలను మాత్రమే పరిగణనలోకి తీసుకొని వై.ఎస్.భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేయడం దురదృష్టకరమన్నారు. హత్యకు గల కారణాలు ఎంపి అవినాష్ రెడ్డి వివరిస్తున్నప్పటికి వాటిని ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రస్తుత పరిస్థితులలో సీబీఐ ఏక ధోరణితో వెళుతుందని, ఇలా చేయడం వల్ల వారు అనుకున్నది సాధించగలరేమో గానీ నిజా నిజాలు బయటికి రాకుండా అణగద్రొక్కబడుతాయన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ అరెస్ట్‌లపై వైసీపీ నాయకులు గళమెత్తారని, భాస్కర్ రెడ్డి అరెస్ట్‌తో జరిగిన పరిణామాలపై వైసీపీ అద్యయనం చేసి త్వరలో నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ సుందర రామి రెడ్డి, రమణారెడ్డి, బంగారు శీనయ్య, పోలిరెడ్డి, సుబ్బారెడ్డి, సింగమాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు గోపాలస్వామి, సాయికృష్ణ, సత్యం, తోటా నాగేశ్వరరావు, బిజ్జం రమణయ్య, పెద్దలపల్లె రామకృష్ణారెడ్డి, యద్దారెడ్డి, నారాయణ రెడ్డి, షరీఫ్, అనిల్ కుమార్ రాజు, కొండపల్లి చిన్న సుబ్బారావు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నల్ల బ్యాడ్జీలతో మానవహారం చేపట్టి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.

## శివాలయ భూముల్లో పిచ్చిమొక్కలు ఏరివేత

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని సాయిక్రిష్ణ థియేటర్ వెనుకభాగంలో ఉన్న శివాలయ భూముల్లో గత కొంతకాలంగా పిచ్చి మొక్కలతో నిండిపోయిన విషయాన్ని గత రెండు రోజుల క్రితం దేవాదాయ కమిషనర్ పరిశీలించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో కమిషనర్ ఆదేశాల మేరకు శివాలయ భూముల్లో ఉన్న పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించి ఆ భూముల్లో ఎవరూ తిరగకుండా ఇనుప కంచెను ఏర్పాటు చేస్తున్నామని, ఈ విషయాన్ని కమిషనర్ ఆదేశాల మేరకు చేస్తున్నామని శివాలయ కమిటి ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు తెలిపారు. దేవాదాయశాఖ కమిషనర్ సంబంధిత తహశిల్దారుతో చర్చించి సక్రమంగా సర్వేను ఏర్పాటు చేసి కంచెను వేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోకల సుబ్బరాయుడు కుమారులు, శివాలయ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## నాలుగు పంచాయతిల్లో మా నమ్మకం నువ్వే జగనన్న

వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని మైసూరువారిపల్లె, శాంతినగర్, దేశెట్టిపల్లె తదితర గ్రామాల్లో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్టిక్కర్‌ను గ్రామీణ ప్రాంతాల్లో అతికించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఎంతో సంతోషంతో ముఖ్యమంత్రి పథకాల పట్ల ఎంతో సంతోషాలతో వైసిపి కార్యకర్తల పట్ల అభిమానాన్ని చూరగొంటున్నారని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఎన్నో తోక పార్టీలు వచ్చినా వైసిపి ఒక్కటే రాజ్యాధికారాన్ని సాధిస్తుందని ధ్వజారెడ్డి అన్నారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజలు ఇంటింటికి వెళితే సాదరంగా వైసిపి నాయకులను ఆహ్వానిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్థసారధి, ప్రసాద్‌రెడ్డి, రమేష్, బత్తల సుబ్రమణ్యం, రమణారెడ్డి, ఎంపిటిసి మణి, నరసారెడ్డి, మౌలా, శివాజి, సివి రమణ, సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆయా గ్రామ పంచాయతిల్లో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంలో ఆయా గ్రామ పంచాయతి ప్రజలు పూలమాలలతో రామిరెడ్డి ధ్వజారెడ్డికి స్వాగతం పలికారు.

## రక్షణ గోడ నిర్మాణంతో సుదీర్ఘ సమస్యకు పరిష్కారం

– గుంజనేరు రక్షణ గోడ పూజలో కొరముట్ల

చిట్వేలి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



గుంజనేరు రక్షణ గోడ నిర్మాణంతో చిట్వేలి గ్రామ బ్రాహ్మణవీధి నివాసాల ప్రజల సుదీర్ఘ సమస్యకు పరిష్కారం లభించిందని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉదయం వైసిపి సీనియర్ నాయకులు స్పెషల్‌క్లాస్-1 కాంట్రాక్టర్ పాటూరి శ్రీనివాసులరెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే కొరముట్ల మాట్లాడుతూ శేషాచల కొండల్లో మొదలై కోడూరు, చిట్వేలి మీదుగా ప్రవహిస్తున్న గుంజనేరు నది ప్రవాహం వల్ల చిట్వేలి గ్రామ బ్రాహ్మణవీధిలో నివాసం ఉన్న ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని హలో గుడ్‌మార్నింగ్ కార్యక్రమంలో ఫిర్యాదు చేయడంతో ఈ సమస్యను రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తెలియపరిచామన్నారు. జగనన్న సానుకూల స్పందనతో సుధీర్ఘ సమస్యకు పరిష్కారం కలిగిందని అనుభవజ్ఞులైన కాంట్రాక్టర్ పాటూరి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ఈ నిర్మాణం చేపట్టడం శుభపరిణామమన్నారు. త్వరితగతిన నిర్మాణాన్ని పూర్తి చేసి కోతకు గురవుతున్న నివాసాలకు రక్షణ కల్పిస్తామని వైసిపి పాలనలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం సంతృప్తిగా ఉందని పాటూరి శ్రీనివాసులరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. తదుపరి మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల పాల్గొని చిట్వేలి టౌన్ బ్రాహ్మణ వీధిలో ఇంటింటికి వెళ్లి ప్రసారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసుల రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు ఎల్‌వి మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, మలిశెట్టి వెంకటరమణ, గిరిధర్‌రెడ్డి, యువ నాయకులు నాగిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, మాదినేని చిన్నారాయల్, ఎంపిపి చంద్ర, ఉప ఎంపిపి సుబ్రమణ్యంరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, చిన్నా, అఖిల్‌రెడ్డి, లింగం లక్ష్మీకర్, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, తహశిల్దారు మురళీ కృష్ణ, నీటిపారుదలశాఖ డిఇ చెంగల్‌రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం

– ఇఫ్తార్ విందులో పాల్గొన్న మండిపల్లి, సిరాజు రెహమాన్‌లు

రాయచోటి, ఏప్రిల్ 16ప్రభాతవార్త:



పేదవాడి ఆకలి దప్పును సమస్త మానవాళికి తెలియజేయడానికి ఆ భగవంతుడు నిర్దేశించిన ఆదేశమే ఉపవాసం. పవిత్ర ఖురాన్ అవతరించిన రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం ఉపవాసాన్ని ఎంతో పవిత్రంగా ఆచరిస్తూ, హిందూ, ముస్లిం సోదరులు మత సామరస్యాన్ని సాటి చెబుతూ మానవులందరూ సమానమేనని సందేశమిస్తున్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఓ ముస్లిం సోదరుడు ఇచ్చిన ఇఫ్తార్ విందులో రాయచోటి టిడిపి నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ప్రముఖ వక్త సిరాజు రెహమాన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్‌పిఎస్. సగీర్, వతన్ నిసార్, సుహైల్ తదితరులు పాల్గొన్నారు.